క్లుప్తంగా

వైఎస్సార్‌ సీపీ కొయ్యలగూడెం మండల సమన్వయకర్తలు

కొయ్యలగూడెం: వైఎస్సార్‌సీపీ కొయ్యల గూడెం మండల సమన్వయకర్తలుగా ఆరుగురు సభ్యులను నియమించినట్లు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శనివారం పేర్కొన్నారు. ఈ కమిటీలో వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, మండల కన్వీనర్‌ గొడ్డటి నాగేశ్వరరావు, ముప్పిడి వెంకట్రావు, పీఏసీఎస్‌ అధ్యక్షుడు మంతెన సోమరాజు, ఎంపీపీ గంజిమాల రామారావు, మాజీ ఎంపీపీ మట్టా సత్తిపండులను నియమించినట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో మండల వ్యాప్తంగా పార్టీ విస్తృత కార్యక్రమాల నిర్వహణతో పాటుగా 18 పంచాయతీల పరిధిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకోవలసిన బాధ్యత వీరిపై ఉంటుందన్నారు.

శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.లక్ష విరాళం



దాత మురళీకృష్ణకు విరాళం బాండ్‌ పత్రాన్ని అందిస్తున్న ఆలయ ఏఈఓ దుర్గారావు

ద్వారకాతిరుమల: శ్రీవారి నిత్యాన్నదాన ట్రస్ట్‌కు ఒక భక్తుడు శనివారం రూ.1,00,111 విరాళంగా అందజేశారు. తూర్పుగోదావరి జిల్లా దొండపూడి మండలం రాజంపాలెంకు చెందిన గెడ వీరవెంకట సత్యనాగ మురళీకృష్ణ ముందుగా స్వామి, అమ్మవార్లను దర్శించారు. అనంతరం ఈ విరాళాన్ని ఆలయ కార్యాలయంలో జమచేశారు. ఈ సందర్భంగా దాతకు దేవస్థానం ఏఈఓ మెట్టపల్లి దుర్గారావు, ఆలయ ట్రస్ట్‌బోర్డు సభ్యుడు మానుకొండ సుబ్బారావు విరాళం బాండ్‌ పత్రాన్ని అందించారు.

రోటరీ క్లబ్‌ సేవలు ప్రశంసనీయం



విజేతలకు బహుమతి ప్రదానోత్సవం చేస్తున్న ఐటీడీఏ పీవో సూర్యతేజ

కొయ్యలగూడెం: ఏజెన్సీ మెట్ట ప్రాంతంలో గ్రామీణాభివృద్ధికి, విద్యా, వైద్యాభివృద్ధికి రోటరీ క్లబ్‌–3020 నిర్వహిస్తున్న కృషి ప్రశంసనీయమని ఐటీడీఏ పీవో మల్లవరపు సూర్యతేజ పేర్కొన్నారు. రేపల్లెవాడ రోటరీ ఫంక్షన్‌ హాల్‌లో రోటరీ క్లబ్‌ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యూ జనరేషన్‌ ప్రోగ్రాంకి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రైవేటు సంస్థలకు చెందిన 200 మందికి పైగా విద్యార్థులకు క్లబ్‌ గతంలో క్రీడాపోటీలు నిర్వహించగా వారికి బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. అనంతరం పీవోను క్లబ్‌ సభ్యులు ఘనంగా సత్కరించారు. క్లబ్‌ అధ్యక్ష కార్యదర్శులు ఏ.విశ్వనాధ శర్మ, జి.వాసు, అసిస్టెంట్‌ గవర్నర్లు, క్లబ్‌ సభ్యులు పాల్గొన్నారు.

అవగాహన ర్యాలీ

జంగారెడ్డిగూడెం రూరల్‌: ఓటు నమోదు, ఈవీఎంల వినియోగంపై జంగారెడ్డిగూడెం మండల పరిషత్‌ కార్యాలయంలో శనివారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. తహసీల్దార్‌ స్లీవ జోజి మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఎంపీడీవో కె.విజయ్‌ ప్రసాద్‌ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఎంతో కీలమని, సమర్థవంతమైన నాయకుడిని ఓటు ద్వారా ఎన్నుకోవచ్చన్నారు. అనంతరం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఐసీడీఎస్‌, ఎస్‌హెచ్‌జీ గ్రూపు సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

సారా స్థావరాలపై దాడులు

చింతలపూడి: చింతలపూడి మండలం, నాగిరెడ్డిగూడెం గ్రామంలో నాటు సారా స్థావరాలపై పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. దాడుల్లో 30 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని, 200 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. దాడుల్లో సీఐ సుధాకర్రావు, చింతలపూడి ఎస్సై కుటుంబరావు, ధర్మాజిగూడెం ఎస్సై చెన్నారావు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణపై అధికారులతో సమావేశం

బుట్టాయగూడెం: మండలంలోని కేఆర్‌పురం ఐటీడీఏలో ఐటీడీఏ పీఓ, ఎన్నికల సహాయ రిటర్నింగ్‌ అధికారి(పోలవరం) ఎం.సూర్యతేజ శనివారం నియోజకవర్గ పరిధిలోని సెక్టార్‌ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లోని పోలింగ్‌ స్టేషన్‌లో ఎన్నికల నిర్వహణకు గల ఏర్పాట్లపై చర్చించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఓటును సద్వినియోగం చేసుకోవాలి

కామవరపుకోట: ఓటు హక్కు కలిగిన ప్రతి పౌరుడు తమ ఓటును సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ మండలంలో శనివారం వెలుగు ఏపీఎం జ్యోతి ఆధ్వర్యంలో డ్వాక్రా మహిళా మండలి సభ్యులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక చెక్‌పోస్ట్‌ సెంటర్‌లో మానవహారం ఏర్పాటు చేసి, బస్టాండ్‌ వరకు ర్యాలీ నిర్వహించారు. వెలుగు సీసీ నారాయణ, వెలుగు సిబ్బంది, మండల డ్వాక్రా మహిళా మండలి సభ్యులు పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం



మంగపతిదేవిపేటలో సచివాలయ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, రాజ్యలక్ష్మి

కొయ్యలగూడెం: పోలవరం ఎమ్మెల్యే తెల్లం బాలరాజు శనివారం కొయ్యలగూడెం మండలంలో సుడిగాలి పర్యటన చేశారు. వైఎస్సార్‌ సీపీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి రాజ్యలక్ష్మితో కలిసి బాలరాజు సచివాలయాలు, వెల్నెస్‌ సెంటర్లు, ఆర్‌బీకే కేంద్రాలను ప్రారంభోత్సవం చేశారు. గ్రామీణ ప్రాంతాలు కొత్తగా వెలసిన ప్రభుత్వ కార్యాలయాలతో రూపురేఖలే మారిపోయాయని, స్వాతంత్ర భారతావనిలో ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేయలేని అభివృద్ధి సంక్షేమ పథకాలు కేవలం ఐదేళ్ల పాలనలో వైఎస్‌ జగన్‌మోహన్‌ రెడ్డి అందించారని బాలరాజు పేర్కొన్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి మంగపతిదేవిపేటతో ప్రారంభమైన అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవం రాత్రి ఏడు గంటలకు రాజవరంతో ముగిసింది. ఈ సందర్భంగా దిప్పకాయలపాడు, సరిపల్లి, పరింపూడి, చొప్ప రామన్నగూడెం గ్రామాలలో అభివృద్ధి ప్రారంభోత్సవ కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. మంగపతిదేవిపేటలో రూ.25 లక్షలతో సచివాలయం, రూ.20 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లు, రూ.4 లక్షలో చేపట్టనున్న డ్రెయినేజీ నిర్మాణ పనులను ప్రారంభించారు. అలాగే సరిపల్లిలో రూ.21.60 లక్షలతో నిర్మించిన వెల్నెస్‌ సెంటర్‌, రూ.11 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. దిప్పకాయలపాడు, పరింపూడి, చొప్పరామన్నగూడెంలలో రూ.21 లక్షల చొప్పున నిర్మించిన మూడు రైతు భరోసా కేంద్రాలను ప్రారంభించారు. రాజవరంలో రూ.45 లక్షలతో నిర్మించిన సచివాలయ, రైతు భరోసా కేంద్రాలను ఎమ్మెల్యే బాలరాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అతిరాస రాష్ట్ర కార్పొరేషన్‌ చైర్మన్‌ ఇళ్ల భాస్కరరావు, వైస్‌ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, మండల కన్వీనర్‌ గొడ్డటి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు తేలే శ్రీను, బండి సీతారత్నం, సొసైటీల అధ్యక్షులు మంతెన సోమరాజు, గొడ్డటి రాణి, మందపాటి శ్రీదేవి, విగ్గిన వెంకటలక్ష్మి, సర్పంచులు ఏలేటి చిన్న తుక్కయ్య, పసుపులేటి రాంబాబు, సున్నం శాంతకుమారి అబ్బు సుబ్రహ్మణ్యం, జిల్లా సోషల్‌ మీడియా కన్వీనర్‌ చిక్కాల దుర్గాప్రసాద్‌, సభ్యుడు ఎస్‌కే బాజీ, చిడిపి రవి, అల్లం సూరిబాబు, మన్యం రమణ, గంట రమేష్‌, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌ సీపీ మండల కమిటీల నియామకం

బుట్టాయగూడెం: వైఎస్సార్‌సీపీ మండల, క్లస్టర్‌ పార్టీ కమిటీలను పార్టీ అధ్యక్షులు వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించబడ్డాయి. ఈ మేరకు పోలవరం నియోజకవర్గంలోని 7 మండలాలకు సంబంధించి అధ్యక్షులు, కమిటీకి సంబంధించి శనివారం పార్టీ కార్యాలయం నుంచి నియామక ఉత్తర్వులు వచ్చాయి.

మండలాల వారీగా కమిటీల వివరాలు

బుట్టాయగూడెం మండల పార్టీ అధ్యక్షులుగా అల్లూరి రత్నాజీరావు, వైస్‌ ప్రెసిడెంట్లుగా సవలం కోటేశ్వరరావు, సోదెం సుధాకర్‌, జనరల్‌ సెక్రటరీలుగా తెల్లం సింహాచలం, గగ్గులోతు మోహన్‌రావు, యాండ్ర రవి, సెక్రటరీలుగా తెల్లం రాముడు, మొడియం వెంకాయమ్మ, నాయక్‌ మోహన్‌, కోరం దుర్గారావు, కాలింగి వెంకటేశ్వరరావు, ట్రెజరర్‌గా తెల్లం ప్రసాద్‌, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా పంపన కృష్ణ, మర్రి దుర్గారావు, కుంజా ప్రసాద్‌, కుంజా షామల తులసి, వెట్టి పెంటమ్మ, తాతి సీత, కుర్సం ప్రసాద్‌, గాలి దుర్గారావు, కారం వాసు, బుద్దుల జలపాలరాయుడు, కుమ్మరి నాగు, కె.లక్ష్మణ్‌, బన్నే చంద్రకళ, మడకం జంపాలరావు, చెరుకుల దుర్గారావులను నియమించారు.

జీలుగుమిల్లి మండలంలో...

జీలుగుమిల్లి మండల పార్టీ ప్రెసిడెంట్‌గా చంద్రా ప్రసాద్‌, వైస్‌ ప్రెసిడెంట్‌లుగా కక్కిరాల చక్రవర్తి, కొప్పుల బాలకృష్ణ, జనరల్‌ సెక్రటరీలుగా వీరంకి వెంకటేశ్వరరావు, కుమ్మర నాగేంద్ర, ఆకుల రవి, సెక్రటరీలుగా సున్నం వరలక్ష్మి, తెల్లం తిరుపతమ్మ, కొమరం రాముడు, బిక్కిన సత్యనారాయణ, సున్నం వెంకటేశ్వరరావు, ట్రెజరర్‌గా శ్యామల సుబ్బారెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా గంధం వెంకటేశ్వర్లు, కొప్పుల చౌదరిరెడ్డి, సయ్యద్‌ ఇస్మాయేల్‌ బాషా, గంగుల రమేష్‌, సిర్రి మోహన్‌, కొప్పుల ప్రసాద్‌, గుర్రాల వేణు, మొడియం బాబూరావు, మామిళ్ల కనకరాజు, బానోతు రామకృష్ణ, వంకా రామకృష్ణ, మొగమాటం మంగరాజు, మహమ్మద్‌ నజీమ్‌, బొమ్మసాని సాంబశివరావు, గోపిన రాము, కంచర్ల పాండురంగారావు నియమితులయ్యారు.

కొయ్యలగూడెం మండలంలో...

కొయ్యలగూడెం: వైఎస్సార్‌సీపీ కొయ్యలగూడెం మండల అధ్యక్షులుగా గొడ్డటి నాగేశ్వరరావు, ఉపాధ్యక్షులుగా గేలం త్రివిక్రమ సోమరాజు, తాడిగడప రామకృష్ణ, అదేవిధంగా కమిటీలో కె.సూరిబాబు, వై.దుర్గారావు, చిలుకూరి శ్రీనివాసరావు, ఎస్‌.సూరిబాబు, డి.రాంబాబు, కె.పుష్ప, జక్కు గోపాలం, పూనం కన్నయ్య, కంభంపాటి బుజ్జిబాబు, వంక సీత, విల్లూరి మాధవరావు, బిరుదుగడ్డ రత్నకుమారి, ఆర్‌.రాజు, కొప్పుల మధుబాబు, జినిగి కిషోర్‌, ఎస్‌ఎస్‌ గణేష్‌, అచ్యుత గోపి, సంకు ధర్మరాజు, భీమనబోయిన శ్రీను, జొన్నకూటి రమేష్‌, యండ్రపాటి శివ, బోలిపో సుధాకర్‌, తార భీమరాజు, బి.నరేష్‌ నియమితులయ్యారు.

వేలేరుపాడు మండలంలో...

వేలేరుపాడు: వైఎస్సార్‌ సీపీ మండల అధ్యక్షులుగా కేసగాని శ్రీనివాసగౌడ్‌, ఉపాధ్యక్షులుగా కామినేని వెంకటేశ్వరరావు, గుద్దేటి భాస్కర్‌, జనరల్‌ సెక్రటరీలుగా పదిలం సత్యనారాయణ, ఆకుల రామారావు, సున్నం వెంకటేశ్వరరావు, సెక్రటరీలుగా చింతపల్లి వీరబ్రహ్మం, మడకం వెంకమ్మ, ఎస్‌కే మౌలానా, కుంజా రుక్మిణి, కొలూరి సత్తిరాజు, ట్రెజరర్‌గా బద్దె కృష్ణ, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్లుగా కుంజా శ్రీరాములు, కురిమెళ్ళ రమేష్‌, గొట్టిపర్తి నాగరాజు, మడకం మల్లి, పర్శిక శ్రీను, మేడవరపు బుచ్చిబాబు, కట్టం భద్రయ్య, కారం భీమయ్య, అలుమూరి ధర్మ, కొమ్మరాజు రాంబాబు, మొదుగు రాంబాబు, కుంజా అప్పారావు, కుంజా శీతయ్య, ఆకుల సత్యనారాయణ, సోడే సత్యవతిలను నియమించారు.

టి.నరసాపురం మండలంలో...

టి.నరసాపురం: వైఎస్సార్‌ సీపీ మండల అధ్యక్షులుగా ఎస్‌వీపీకేహెచ్‌ రామభద్రరాజు, ఉపాధ్యక్షులుగా తోట గంగాధర్‌, కాటూరి విజయమణికృష్ణ, ప్రధాన కార్యదర్శులుగా వీరంకి వెంకటరావు, గోలుగులి సుబ్బారెడ్డి, ఉప్పులూరి లక్ష్మి, కార్యదర్శులుగా నారాయణి శ్రీను, రెడ్డి రమాదేవి, నారం వీర రాఘవమ్మ, బానాల నాగేంద్రబాబు, తాతి వెంకటేశ్వరరావు, ట్రెజరర్‌గా కొర్రపోలు భాస్కర్‌రెడ్డి, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా కోడెల్లి శోభారాణి, అల్లూరి నందకుమారి, ఉమ్మాడి వెంకటలక్ష్మి, బూసి నాగ దుర్గారావు, చింతల నారాయణరావు, గురజాల హరిబాబు, బాచు గణేష్‌, తమ్మిశెట్టి శ్రీను, దాసరి దేవానంద్‌, మడిమూడి నాగమణి, ఓగిరాల బాపిరాజు, కనికెళ్ల నరసయ్య, నోముల వీరవెంకట సత్యనారాయణ, ఆకుల శ్రీనివాసరావు, పసుపులేటి జ్ఞాన సుందరం నియమితులయ్యారు.

కుక్కునూరు మండలంలో...

కుక్కునూరు: వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులుగా కుచ్చర్లపాటి నరసింహరాజు, ఉపాధ్యక్షులుగా గోడేటి శ్రీను, నకిరికంటి నరసింహారావు, ప్రధాన కార్యదర్శులుగా రావు వినోద్‌, కోలపూడి వసంత్‌, కె.నరసింహరాజు, కార్యదర్శులుగా సర్వ శ్రీహరి, గాడిద రాంబాబు, మోసం రాధ, ఎండీ నాగుర్‌ మీరా, కొనపర్తి నాగమణి, అనుమల్ల సత్యనారాయణ, ట్రెజరర్‌గా రాయి సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా గుమ్మల అచ్చయ్య, గంజి శ్రీను, ఎస్‌కే అబ్దుల్‌ బషీర్‌, వాసుపల్లి నాగరాజు, నోముల రంగారావు, మడివి రాజు, సనెల్ల రమేష్‌, సూరం తిరుపతిరావు, చేకూరి నవీన్‌వర్మ, సున్నం రాముడు, వేల్పుల రవి, నిమ్మల ప్రసాద్‌, ఆది ప్రసాద్‌, మాచర్ల రమేష్‌ నియమితులయ్యారు.

పోలవరం మండలంలో...

పోలవరం రూరల్‌: వైఎస్సార్‌ సీపీ మండల అధ్యక్షులుగా బుగ్గా మురళీకృష్ణ, ఉపాధ్యక్షులుగా బల్లిరెడ్డి అప్పారావు, షేక్‌ మున్నీసాబేగం, ప్రధాన కార్యదర్శులుగా దేవివెట్టి రమేష్‌, సొబ్బన మోహన్‌, సూరెడ్డి నాగేశ్వరరావు, కార్యదర్శులుగా దాసరి రాణి, బెజవాడ కృష్ణ, ఇళ్ల కళ్యాణ్‌, శ్రీరామకృష్ణ, గోక రామకృష్ణ, కోశాధికారిగా కోరమాటి ప్రసాద్‌, ఎగ్జిక్యూటివ్‌ మెంబర్‌లుగా కణితి లక్ష్మణరావు, గొర్రెల పాపారావు, నారా వెంకటరావు, తాతి శాంతకుమారి, పెదవేపు శ్రీనివాస్‌, కొవ్వాసు మాధవి, కులవర్తి ధర్మారావు, సూర్యలంక వెంకట అప్పాజీ, యండం సుబ్బారావు, గవర వెంకట రామయ్య, దిగుమర్తి సుబ్బలక్ష్మి, గుద దుర్గ, సున్నం గంగాజలం, సబ్బారపు భాస్కరరావు, దెగుమర్తి ప్రమీల నియమితులయ్యారు.

వలంటీర్లను చూస్తుంటే బాబుకు వణుకు



వలంటీర్లను సత్కరించిన ఎమ్మెల్యే, ప్రజాప్రతినిధులు, అధికారులు

కొయ్యలగూడెం: వలంటీర్లను చూస్తుంటే చంద్రబాబుకు వెన్నులో వణుకు పుడుతుందని వైఎస్సార్‌ సీపీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి తెల్లం రాజ్యలక్ష్మి పేర్కొన్నారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజుతో కలిసి మండల పరిషత్‌ కార్యాలయం వద్ద ఎంపీడీవో అశోక్‌ కుమార్‌ అధ్యక్షతన నిర్వహించిన వలంటీర్లకు వందన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. వలంటీర్ల వ్యవస్థ అమలులోకి వచ్చిన తర్వాత పింఛన్‌ సొమ్ముల కోసం చెట్లకింద పడిగాపులు లేవని, మీసేవ కేంద్రాల వద్ద క్యూలైన్లు, ప్రభుత్వ కార్యాలయాల వద్ద జన సమూహాలు కనబడకుండా పోయాయని అన్నారు. రాష్ట్రంలో రెండు లక్షల యాభై వేల మంది సైన్యంగా ఉన్న వలంటీర్ల రుణం తీర్చుకోలేనిదని, వారిని ప్రభుత్వం సత్కారాలతో గౌరవిస్తూ ఉండడం మా పూర్వజన్మ సుకృతం అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సేవా వజ్ర పొందిన మంగపతిదేవి పేట గ్రామానికి చెందిన వై.నాగలక్ష్మి, అదేవిధంగా సేవా మిత్ర అవార్డులు పొందిన మనోజ్‌ కుమార్‌ (సీతంపేట), పి.శ్రీను (సరిపల్లి), జి.దేవికళ్యాణి (బయ్యనగూడెం), ఆర్‌.శాంతి (రాజవరం), వై.ధనలక్ష్మి (మంగపతిదేవిపేట)లను మెడల్స్‌, సర్టిఫికెట్లు ప్రదానం చేసి శాలువాలతో సత్కరించారు. ఎంపీపీ గంజిమాల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, స్టేట్‌ ఫుడ్‌ కమిషన్‌ మెంబర్‌ గంజి మాలాదేవి, వైస్‌ ఎంపీపీ మట్ట వనజా లక్ష్మి, ఏఎంసీ వైస్‌ చైర్మన్‌ తాడిగడప రామకృష్ణ, వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి విష్ణు, సంకు ధర్మరాజు, ఎండీ షాబాజ్‌, ఉప్పల కృష్ణ, కాటుబోయిన సురేష్‌ తదితరులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెం ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు



వివరాలు వెల్లడిస్తున్న ఆసుపత్రి సూపరింటెండెంట్‌ బేబీ కమల, హెచ్‌డీఎస్‌ మెంబర్‌ భావన రుషి

జంగారెడ్డిగూడెం: జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్‌ బేబీ కమల, అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌ భావన రుషి స్పష్టం చేశారు. జంగారెడ్డిగూడెం ఆసుపత్రి ఆవరణలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఇటీవల ఆసుపత్రిలో సరైన సేవలు అందించడం లేదని, ఎక్కువగా రిఫరల్స్‌ చేస్తున్నారని వివిధ మీడియాల్లో వస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. అత్యవసర సమయాలలో మెరుగైన వైద్య సేవల కోసం వచ్చిన వారిలో 7 శాతం మందిని మాత్రమే ఏలూరు లేదా విజయవాడ పెద్ద ఆసుపత్రిలకు రిఫర్‌ చేయడం జరుగుతుందన్నారు. ఏరియా ఆసుపత్రిలో ప్రతి రోజు ఓపీ 300 నుంచి 400 వరకు, ఇన్‌ పేషెంట్లు 100 నుంచి 140 మంది పైనే ఉంటున్నారని తెలిపారు. కంటి విభాగానికి సంబంధించి ఓపీ, అవసరమైన వారికి శుక్లాలు, కంటి పొర ఆపరేషన్‌లు చేయడం జరుగుతుందన్నారు. ఆర్థో విభాగానికి సంబంధించి పేషెంట్లని చూసి ఆపరేషన్‌ అవసరమైనవారికి ఏలూరు ఆసుపత్రికి రిఫర్‌ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రసూతి, ఈఎన్‌టీ, ఫిజియోథెరఫీ, చర్మవ్యాధులు, దంత సమస్యల విభాగం, ఎయిడ్స్‌ వ్యాధిగ్రస్తుల విభాగం, డయాలసిస్‌ విభాగం, బ్లడ్‌ బ్యాంకు సేవలు, సదరన్‌ సేవలు, జనరల్‌ విభాగం, చిన్న పిల్లల విభాగం, పౌష్టిక ఆహారం విభాగం, టీబీ విభాగాలలో వైద్యసేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ఆసుపత్రిలో పాము, కుక్క కాటుకు, పాయిజన్‌ కేసులకు మందులు, వైద్యులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటాయని తెలిపారు. అలానే ఎవరికైనా గుండె నొప్పి వస్తే, ఎమర్జెన్సీ లో జాయిన్‌ ఐతే ఈసీజీ తీసి గుండె నొప్పి వచ్చే సూచనలు కనపడితే సుమారు రూ.40 వేలు విలువ చేసే ఇంజెక్షన్లు ఈ మధ్యకాలంలో ప్రతి ప్రభుత్వ హాస్పిటల్‌కి ప్రభుత్వం సప్లయి చేయడం జరిగిందన్నారు. అలాగే బ్రెస్ట్‌కు సంబంధించి అనారోగ్యంతో ప్రాణాపాయ స్థితిలో వచ్చిన ముంజులూరుకు చెందిన గిరిజన మహిళ చదల సునీతకు మెరుగైన వైద్యం అందించి ప్రాణాపాయ స్థితి నుంచి కాపాడటం జరిగిందన్నారు. ఏరియా ఆసుపత్రిలో మెరుగైన వైద్యసేవలు అందించేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. త్వరలో ట్రామా కేర్‌ సెంటర్‌ ఏర్పాటు చేస్తామని, దీనికి సంబంధించి ఇప్పటికే స్థల పరిశీలన జరిగిందన్నారు. కార్యక్రమంలో వివిధ విభాగాల వైద్యులు, హెడ్‌ సూపరింటెండెంట్‌ సామ్రాజ్యం, హెడ్‌ నర్స్‌లు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన తప్పనిసరి



చింతలపూడి సబ్‌ జైల్‌లో రికార్డులు పరిశీలిస్తున్న జూనియర్‌ సివిల్‌ జడ్జి మధుబాబు

చింతలపూడి: చింతలపూడి సబ్‌జైల్‌ను జూనియర్‌ సివిల్‌ జడ్జి సి.మధుబాబు శనివారం సందర్శించారు. ఖైదీలకు చట్టాలపై అవగాహన కలిగించారు. క్షణికావేశాల్లో నేరాలకు పాల్పడి శిక్ష అనుభవించాక సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. ప్రతిఒక్కరూ హింసా మార్గాన్ని విడనాడాలని పిలుపునిచ్చారు. సబ్‌జైల్‌లో ముద్దాయిలకు అందిస్తున్న ఆహారం, వసతి సదుపాయాలను గురించి జైలు అధికారులను ఆరా తీశారు. ఆర్థిక స్తోమత లేక న్యాయవాదిని పెట్టుకోలేని వారి కోసం న్యాయవాదిని కోర్టు ద్వారా ఏర్పాటు చేస్తామని తెలిపారు. మార్చి 9న జరిగే జాతీయ లోక్‌ అదాలత్‌లో కేసులను రాజీ చేసుకోవచ్చునని సూచించారు. అదేవిధంగా ప్రతిరోజు ప్రీ లోక్‌అదాలత్‌ నిర్వహిస్తున్నామని అందులో కూడా కేసులు రాజీ చేసుకోవచ్చునని తెలిపారు. కార్యక్రమంలో న్యాయవాదులు ఏసుపాదం, పింగుల డేవిడ్‌ రాజు, పారా లీగల్‌ వాలంటీర్‌ ఎండీ అక్బర్‌ ఆలి, జైల్‌ సూపరింటెండెంట్‌ జి వెంకటేశ్వరావు, సబ్‌జైల్‌ సిబ్బంది పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి ఓటే వజ్రాయుధం



మహిళలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న డీపీఓ

బుట్టాయగూడెం: సమాజ అభివృద్ధికి ఓటే సరైన వజ్రాయుధమని స్విప్‌ జిల్లా నోడల్‌ అధికారి, జిల్లా గ్రామ పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస విశ్వనాథ్‌ అన్నారు. స్థానిక వైకేపీ సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మహిళా ఓటర్లలో చైతన్యం కోసం స్విప్‌ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో జిల్లాలోని అన్ని ప్రాంతాల్లో ఓటింగ్‌ శాతాన్ని పెంచి ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకునేలా 45 రోజులపాటు స్విప్‌ చైతన్య కార్యక్రమాన్ని ముమ్మరంగా నిర్వహిస్తున్నామన్నారు. జిల్లా కలెక్టర్‌ ప్రసన్న వెంకటేష్‌ ఆదేశాలతో కార్యాచరణ సిద్ధం చేసి అమలుకు కృషి చేస్తున్నామని అన్నారు. ఓటు ద్వారా మంచి నాయకుడిని ఎన్నుకుని సమాజ అభివృద్ధిలో మహిళలు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్‌ ఆర్‌.విజయరాజు సహకారంతో ఒకరోజులోనే 4 లక్షల మహిళా సమైఖ్య సభ్యులతో స్విప్‌ ద్వారా ఎతికల్‌ ఓటింగ్‌, ఓటింగ్‌ శాతాన్ని పెంచడం, ఎన్నికల విధానంపై అవగాహన కలిగించడం జరిగిందని చెప్పారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో 92 శాతం పోలింగ్‌ నమోదయ్యే విధంగా అన్ని ప్రయత్నాలు చేస్తున్నామని చెప్పారు. ఏలూరు అర్బన్‌తోపాటు నూజివీడు, చింతలపూడి, జంగారెడ్డిగూడెం ప్రాంతాల్లో కూడా వాటర్‌ టర్నవుట్‌ పెంపు లక్ష్యంగా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. డీఆర్‌డీఏ పీడీ డాక్టర్‌ ఆర్‌. విజయరాజు మాట్లాడుతూ మార్చి 31 వరకూ నిర్వహించే స్విప్‌ కార్యాచరణకు డీఆర్‌డీఏ పూర్తి సహకారం అందిస్తుందని చెప్పారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం వద్ద మహిళా సమైఖ్య ఆధ్వర్యంలో స్విప్‌ కార్యక్రమంలో భాగంగా ర్యాలీ, మానవహారం నిర్వహించారు. డీపీఓ శ్రీనివాస విశ్వనాథ్‌ ఓటు హక్కుపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఆర్‌డీఓ కె.అద్దయ్య, ఎంపీడీఓ సుధా ప్రవీణ్‌, వెలుగు ఏపీ సీహెచ్‌ సుబ్బారావు, ఏపీఎం పద్మావతి, సీసీలు పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు.. కార్డెన్‌ సెర్చ్‌



జంగారెడ్డిగూడెంలో సీజ్‌ చేసిన వాహనాల పత్రాలను పరిశీలిస్తున్న డీఎస్పీ ధనుంజయుడు, పోలీసులు



కొండ్రుకోట ఆర్‌అండ్‌ఆర్‌ కాలనీలో కార్డెన్‌ సెర్చ్‌ నిర్వహిస్తున్న పోలీసులు

జంగారెడ్డిగూడెం: రానున్న ఎన్నికల నేపథ్యంలో ఎస్పీ డి.మేరీ ప్రశాంతి ఆదేశాల మేరకు డివిజన్‌ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నట్లు డీఎస్పీ ధనుంజయుడు తెలిపారు. జంగారెడ్డిగూడెం సబ్‌ డివిజన్‌లో శనివారం కార్డెన్‌ సెర్చ్‌ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ ధనుంజయుడు మాట్లాడుతూ డివిజన్‌ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా, నేరాలను అదుపు చేయాలనే ఉద్దేశ్యంతో కార్డెన్‌ సెర్చ్‌ నిర్వహించినట్లు చెప్పారు. ప్రతి 15 రోజులకు ఒకసారి కార్డెన్‌ సెర్చ్‌ నిర్వహిస్తామన్నారు. కాగా, జంగారెడ్డిగూడెం పట్టణంలో శనివారం డాంగే నగర్‌లో సుమారు 250 ఇళ్లల్లో తనిఖీ చేశామన్నారు. ఆయా తనిఖీల్లో సరైన పత్రాలు లేని 35 వాహనాలు సీజ్‌ చేశామన్నారు. వాహనాల యజమానులు సంబంధిత పత్రాలు చూపిస్తే వాహనాలను రిలీజ్‌ చేస్తామని డీఎస్పీ తెలిపారు. అలాగే చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెంలో నిర్వహించిన కార్డెన్‌ సెర్చ్‌లో 400 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి 25 లీటర్ల నాటుసారా, 20 వాహనాలు సీజ్‌ చేశామన్నారు. కార్యక్రమంలో జంగారెడ్డిగూడెం ఎస్సై జ్యోతిబాస్‌, లక్కవరం ఎస్సై సుదీప్‌, ట్రాఫిక్‌ ఎస్సై రంగయ్య, 50 మంది సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం రూరల్‌: ఎల్‌ఎన్‌డీపేట గ్రామంలోని కొండ్రుకోట ఆర్‌అండ్‌ఆర్‌ కాలనీలో శనివారం పోలీసులు కార్డెన్‌ సెర్చ్‌ నిర్వహించారు. డీఎస్పీ జి.రత్నరాజు, సీఐ జి.మధుబాబు ఆదేశాల మేరకు ఎస్సై ఎస్‌ఎస్‌ పవన్‌కుమార్‌ శనివారం కాలనీలో సిబ్బందితో కలిసి ఈ సెర్చ్‌ నిర్వహించారు. గ్రామంలో ఎవరైనా అపరిచిత, అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నారా లేదా అనే విషయాలను గ్రామస్తుల ఇళ్లను పరిశీలించి తెలుసుకున్నారు. అలాగే వాహనాలు తనిఖీ చేసిన సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్‌ చేశారు. గ్రామాల్లో నాటు సారా తయారీ, అమ్మకాలు జరపరాదని హెచ్చరించారు. ఎవరైనా గ్రామంలో ఏ విధమైన అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఇటువంటి కార్యక్రమాలకు పాల్పడితే శిక్షార్హులు అవుతారని ఎస్సై తెలిపారు.

నేడు వైఎస్సార్‌ ఆసరా కార్యక్రమం

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని బాలికల హైస్కూల్‌లో ఆదివారం వైఎస్సార్‌ ఆసరా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షులు చిటికెల అచ్యుతరామయ్య తెలిపారు. మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ బత్తిన లక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ కార్యక్రమానికి పార్టీ చింతలపూడి నియోజకవర్గ ఇన్‌చార్జి కంభం విజయరాజు పాల్గొంటారని పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

జంగారెడ్డిగూడెం: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత అని, ఆ విషయాన్ని నేటి యువత గుర్తెరిగి నడుచుకోవాలని బడ్స్‌ అండ్‌ బ్లోసమ్స్‌ హైస్కూల్‌ హెచ్‌ఎం పీవీ వరలక్ష్మి అన్నారు. పట్టణంలో స్థానిక పాఠశాల ప్రాంగణం నుంచి బోసు బొమ్మ కూడలి మీదుగా శనివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వరలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పర్యావరణ పరిరక్షణపై పిల్లలకు అవగాహన కలిగి ఉండాలన్నారు. చెట్లు పెంచడం ద్వారా కాలుష్యాన్ని కొంతమేరకు నివారించవచ్చని, ఆ దిశగా ప్రజలు పాటుపడాలన్నారు. అనంతరం విద్యార్థులు మానవహారం నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



సదస్సులో మాట్లాడుతున్న జూనియర్‌ సివిల్‌ జడ్జి సీహెచ్‌ కిషోర్‌కుమార్‌

జంగారెడ్డిగూడెం: బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని, ఎవరైనా బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే వారు చట్టప్రకారం శిక్షార్హులు అవుతారని జంగారెడ్డిగూడెం జూనియర్‌ సివిల్‌ జడ్జి సీహెచ్‌ కిషోర్‌కుమార్‌ అన్నారు. జంగారెడ్డిగూడెం కోర్టు ప్రాంగణంలో శనివారం అంగన్‌వాడీ ఉద్యోగులకు న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. బార్‌ అసోసియేషన్‌ అధ్యక్షులు అచ్యుత శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో న్యాయవాదులు మహిళా చట్టాలు, వృద్ధుల హక్కులపై అవగాహన కల్పించారు. సమావేశంలో అసిస్టెంట్‌ పబ్లిక్‌ ప్రాసిక్యూటర్‌ శ్యామలాదేవి, న్యాయవాదులు ఏవీవీ భువనేశ్వరి, బల్లే సాయికుమారి, బండారు లతాకుమారి, సీడీపీవో బ్యూలా తదితరులు పాల్గొన్నారు.